***RELEASED FROM***
***CPI(M) state office***
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

# 10 వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : ఫిబ్రవరి 6, 2017
విజయవాడ

## అరెస్టుకు ఖండన

కృష్ణా జిల్లా నందివాడ మండలం ఇలపర్రు దళితుల భూములు వారికి అప్పగించాలని దళితులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా పాల్గొనడానికి వెళ్ళిన సిపియం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఆర్.రఘు మరియు ఇతరులను దారిలోనే అరెస్టు చేయడాన్ని వామపక్షాలు ఖండిస్తున్నాయి. వారందరిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

చట్ట ప్రకారం భూములపై దళితులకే హక్కు వున్నప్పటికీ వారి భూములు వారికి అప్పగించడానికి ప్రభుత్వం సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం చేస్తూ వచ్చింది. దళితుల ఆందోళనను విచ్చిన్నం చేయడానికి అధికార పార్టీ నాయకులు, పోలీసులు పెద్దఎత్తున ఒత్తిడి తెచ్చారు. గత రెండు రోజుల నుండి ఇలపర్రు గ్రామంలో పోలీసు పికెట్‌లు, 144 సెక్షన్ విధించి చుట్టు ప్రక్కల రహదారులపై పోలీసు చెక్‌పోస్టులు పెట్టి ఆ ప్రాంత ప్రజలను భయాందోళనలకు గురిచేసారు. ఈ రోజు ఉదయం ఆ ప్రాంతానికి వెళ్ళకుండా నాగవరప్పాడు దగ్గర, ఇలపర్రు గ్రామంలోనూ 100 మందికి పైగా అరెస్టు చేశారు. ఈ అక్రమ అరెస్టులను వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఇది ప్రజాసామ్య హక్కులను కాలరాయడమే. అరెస్టు చేసినవారిని వెంటనే విడుదల చేయాలని, దళితుల భూములను తిరిగి దళితులకు అప్పగించాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

(కె.రామకృష్ణ)
సిపిఐ

వి.కృష్ణయ్య
సిపిఐ (యం)

వై.సాంబశివరావు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(గుర్రం విజయకుమార్)
సిపిఐ(యంఎల్)

(యం.వెంకటరెడ్డి)
యంసిపిఐ(యు)

(బి.బంగార్‌రావ్)
సిపిఐ(యంఎల్)లిబరేషన్

(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(బి.ఎస్. అమర్‌నాథ్)
యస్‌యుసిఐ(సి)

(పి.వి.సుందరరామరాజు)
ఫార్వర్డ్‌బ్లాక్

(జానకి రాములు)
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ